At NARM Government Junior College, the infrastructure needed an upgrade. To accommodate all the students and provide an enhanced learning environment, Aurobindo Pharma Foundation has provided 75 dual desks and 15 teacher chairs. This has benefitted 225 students and 15 teaching staff.

అన్నమయ్య జిల్లా, కలికిరి మండలంలోని ఎన్‌ఏఆర్‌ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కనీస మౌలిక వసతులు కరవయ్యాయి. విద్యార్థులు కూర్చునేందుకు సరైన బల్లలు కూడా లేవు. ఈ పరిస్థితుల్లో మార్పు తెచ్చేందుకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ నడుంబిగించింది. ఆ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 75 డ్యూయల్ డెస్క్ బల్లలు, ఉపాధ్యాయులకు 15 కుర్చీలు అందజేసింది. అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఔదార్యం వలన 225 మంది విద్యార్థులు, 15 మంది ఉపాధ్యాయులకు మేలు చేసింది.








AUROBINDO PHARMA FOUNDATION

4 QUALITY EDUCATION

# EDUCATION

**Merakamudidam mandal, Vizianagaram district**

| PROJECT | IMPACTED | DONATED ON |
|---|---|---|
| **Provision of lab equipment and lab furniture to Government Junior College, Merakamudidam, Chipurapalli, Vizianagaram district** | 600 students have benefitted | 2nd September 2022 |

Aurobindo Pharma Foundation provided lab equipment and lab furniture to equip Botany, Zoology, Physics & Chemistry labs with the required facilities. This infrastructure upgrade is going to improve the accessibility of high-quality education for the 600 students at Government Junior College, Merakamudidam.

విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ ల్యాబ్ పరికరాలు, ల్యాబ్ ఫర్నిచర్ అందించింది. బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ ప్రయోగశాలలకు ఉపకరణాలను అందించింది. అరబిందో ఫార్మా ఫౌండేషన్ చొరవతో ఈ జూనియర్ కళాశాలలోని దాదాపు 600 మంది విద్యార్థులు అత్యున్నత నాణ్యతతో విద్య అందుకోగలుగుతున్నారు.







# HEALTH

Srikakulam, Vizianagaram and Visakhapatnam districts

| PROJECT | IMPACTED | DONATED ON |
|---|---|---|
| **Support to the Ni-kshay Mitra scheme of the Government of India to help Tuberculosis (TB) patients meet nutritional requirements** | 1,000 TB patients are benefitting | 13th December 2022 |

Treatment of Tuberculosis requires a multi-sectoral response to address the various aspects and issues surrounding the treatment. The Ni-kshay Mitra scheme of the Ministry of Health & Family Welfare, Government of India, is where a donor sponsors TB affected communities by providing the nutritional support required by the patients. APF lent its support to the scheme to provide food baskets for a period of 6 months through the District TB Officers of the respective districts. Through this gesture, around 1,000 TB patients (Srikakulam – 300 patients, Vizianagaram – 300 patients and Visakhapatnam – 400 patients) are benefitting.

క్షయ రోగులకు చికిత్స అందించాలంటే వారికి అనేక కోణాల్లో సాయం అవసరం అవుతుంది. కేంద్ర వైద్య ఆరోగ్యశాఖ క్షయరోగుల కోసం నిక్షయ మిత్ర అనే పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా రోగులకు అవసరమైన ఆరోగ్యకరమైన ఆహారాన్ని దాతల ద్వారా అందిస్తారు. విజయనగరం, విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాల్లోని క్షయ రోగులకు ఆహారం అందించేందుకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ ముందుకొచ్చింది. ఈ జిల్లాలోని క్షయ రోగులకు ఆరు నెలలపాటు వారికి అవసరమైన పౌష్టికాహారాన్ని జిల్లా వైద్య మరియు ఆరోగ్య కార్యాలయం ద్వారా ఆహారాన్ని అందించింది. అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఔదార్యంతో శ్రీకాకుళం జిల్లాలోని 300 మంది రోగులు, విజయనగరం జిల్లాలోని 300 రోగులు, విశాఖపట్నంలోని 400 మంది రోగులు బలవర్ధకమైన ఆహారం అందుకోగలిగారు.








AUROBINDO PHARMA FOUNDATION

3 GOOD HEALTH AND WELL-BEING

# HEALTH

**Various villages, Thondangi & U. Kothapalli mandals, Kakinada district**

| PROJECT | IMPACTED |
|---|---|
| **Upgrading healthcare infrastructure in Aurobindo Health Clinics and Primary Health Centres of Thondangi and U. Kothapalli mandals in Kakinada district** | 71,829 villagers have benefitted |

To cater to the health needs of the rural public in Thondangi and U. Kothapalli mandals of Kakinada district, APF has established Aurobindo Health Clinics in Talapantipeta and K. Mulapeta (Resettlement & Rehabilitation Colony) villages. Through these clinics, 19,579 people from remote areas of the two mandals were able to access improved primary healthcare facilities in 2022-23. Furthermore, through these clinics, various health camps are being conducted across the 38 villages. These health camps were able to facilitate regular check-ups, timely diagnosis, and provide guidance on seeking further specialised treatments for 1,464 villagers and students in 2022-23.

Apart from the Health Clinics, APF has also supported the two Primary Health Centres (PHCs) in AV Nagaram and Gaddiepta villages of Thondangi mandal. High-grade medical and surgical equipment was donated to upgrade the 2 PHCs and provide high-quality treatment for the rural population of 50,786 people from the nearby areas.












కాకినాడ జిల్లాలోని తొండంగి, యు.కొత్తపల్లి మండలాల్లోని గ్రామీణ ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ ముందుకొచ్చింది. తలపంటిపేట, కె. మూలాపేట పునరావాస కాలనీలో అరబిందో హెల్త్ క్లినిక్‌లను స్థాపించింది. ఈ క్లినిక్‌ల ద్వారా 2022-23లో రెండు మండలాల్లోని మారుమూల ప్రాంతాలకు చెందిన 19,579 మంది వైద్యసేవలు పొందారు. ఈ క్లినిక్‌ల ద్వారా 38 గ్రామాల్లో అనేక ఆరోగ్య శిబిరాలు కూడా నిర్వహిస్తున్నారు. ఈ ఆరోగ్య శిబిరాలు 2022-23లో 1,464 మంది గ్రామస్తులకు సేవలందించాయి. గ్రామీణ విద్యార్థులతో పాటు గ్రామీణులకు క్రమబద్ధమైన తనిఖీలు, సకాలంలో రోగనిర్ధారణ చేయడంతోపాటు కొన్ని ప్రత్యేక చికిత్సల కోసం మార్గదర్శకాలు అందించాయి.

అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఈ హెల్త్ క్లినిక్‌లతో పాటు తొండంగి మండలంలోని ఏవీ నాగారం మరియు గడ్డిపేట గ్రామాల్లోని రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అత్యున్నతమైన వైద్య మరియు సర్జికల్ పరికరాలను అందించి గ్రామీణ ప్రజలకు వైద్య సదుపాయాలను మెరుగుపరిచింది. దీంతో సమీప ప్రాంతాలకు చెందిన 50,786 మంది గ్రామీణులకు చక్కటి వైద్యం అందుతోంది.




















# HEALTH & SANITATION

**7 villages in AV Nagaram and K. Perumallapuram panchayats, Kakinada district**

| PROJECT | IMPACTED |
| --- | --- |
| **Solid Waste Management Project in 7 villages of Kakinada district** | Around 15,000 villagers are benefitting |

Solid waste management procedures in several villages in the gram panchayats of AV Nagaram and Perumallapuram are severely lacking. The waste generated in the households is being disposed on the roadsides or in the nearby canals. Furthermore, this waste is not being segregated into wet and dry waste and contains large amounts of non-recyclable plastic.

These practices are creating many issues such as generation of large makeshift dump yards on the roadsides and canals, increase in health risks due to an increase in mosquitoes and other disease carrying vectors, release of hazardous gases due to burning of waste, which includes non-recyclable plastics, and increase in environmental, air and water pollution.

These issues are arising from a lack of awareness and understanding of the impact of such practices on the population as well as the environment. To tackle this complex issue, Aurobindo Pharma Foundation has taken a holistic approach and designed the Solid Waste Management Project. This project has taken a phase-wise approach:

- The first phase includes clearing of the legacy waste from large dump yards (hotspots) spread in various areas across the villages
- The second phase consists of raising awareness among the public and gram panchayaths on proper waste disposal practices through distribution of awareness raising pamphlets, fixing boards accross the villages.
- The third phase consists of supplying material such as separate garbage bins for dry and wet waste to all households, engagement of 'Green Agents' for collecting waste generated in the households
- Distribution of tricycles and tractor to gram panchayaths for collection of the waste from households and disposal of the same in designated waste yards, where the waste can be processed in an environmentally conscious manner.

Through the implementation of this project, around 15,000 villagers from 7 villages are becoming more aware and involved in the various sustainable solid waste management practices introduced.







AUROBINDO PHARMA FOUNDATION

3 GOOD HEALTH AND WELL-BEING | 11 SUSTAINABLE CITIES AND COMMUNITIES | 13 CLIMATE ACTION

కాకినాడ జిల్లాలోని ఏవీ నగరం, పెరుమాళ్లపురం గ్రామ పంచాయతీల పరిధిలోని అనేక పల్లెల్లో ఘన వ్యర్థాల నిర్వహణ లోపభూయిష్టంగా ఉండేది. ఇళ్లలోని చెత్తను స్థానికులు రోడ్ల పక్కన, కాలువల్లోనూ పారేసేవారు. దీని వల్ల గ్రామాలు చెత్తకుప్పలుగా దర్శనమిచ్చేవి. ఈ కారణంగా పల్లెల్లో వాయు, జల, పర్యావరణ కాలుష్యం పెరిగేది. చెత్తకుప్పల ద్వారా దోమలు వృద్ధి చెందేవి. వాటివల్ల గ్రామస్థులు అనారోగ్యాల బారిన పడేవారు. ఇళ్లల్లో వెలువడే వ్యర్థాలను తడి, పొడి చెత్తగా విభజించేవారు కాదు. ఈ చెత్తలో పెద్ద మొత్తంలో పునర్వినియోగపరచలేని ప్లాస్టిక్ వస్తువులు ఉండేవి. పేరుకుపోయిన చెత్త నుంచి వచ్చే విషవాయువుల కారణంగా రోగాలు మరింతగా విజృంభించేవి. వ్యర్థాలను కాల్చడం వల్ల ప్రమాదకరమైన వాయువులను విడుదలై అనేక రోగాలకు కారణమయ్యేవి. ఈ చెత్త పర్యావరణ, వాయు, నీటి కాలుష్యానికి కారణమయ్యేది. ఈ పరిస్థితుల్లో మార్పు తీసుకురావాలని అరబిందో ఫార్మా ఫౌండేషన్ సంకల్పించింది. ఈ గ్రామాల్లో దశలవారీగా ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టును ప్రారంభించింది.

మొదటి దశలో గ్రామాల్లోని వివిధ ప్రాంతాలలో విస్తరించి ఉన్న చెత్తకుప్పలను తొలగించారు. రెండో దశలో ప్రజలకు చెత్త నిర్వహణ పట్ల అవగాహన పెంపొందించే కరపత్రాలను వ్యర్థాలను పారవేసే పద్ధతులపై ప్రజలకు మరియు గ్రామ పంచాయతీలకు అవగాహన కల్పిస్తూ చెత్తకుండీలను ఏర్పాటుచేసింది. మూడో దశలో అన్ని గృహాలకు పొడి, తడి చెత్త కోసం ప్రత్యేక చెత్త డబ్బాలు సరఫరా చేశారు. ఇళ్లలో ఉత్పత్తయ్యే వ్యర్థాలను సేకరించే పనిని 'గ్రీన్ ఏజెంట్ల'కు అప్పగించారు.

ఇంటి నుంచి చెత్తను సేకరించేందుకు గ్రామ పంచాయతీలకు ట్రైసైకిళ్లు, ట్రాక్టర్లు పంపిణీ చేశారు. చెత్తను నిర్దేశించిన వేస్ట్ యార్డులకు చేర్చేవారు. సేకరించిన చెత్తను పర్యావరణహితంగా ప్రాసెస్ చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ అమలు ద్వారా ఏడు గ్రామాల్లోని 15 వేల మంది గ్రామస్తులు ఈ ఘన వ్యర్థాల నిర్వహణ ప్రాజెక్టులో పాలుపంచుకున్నారు. దీనివల్ల వారిలో పర్యావరణం, పారిశుధ్య నిర్వహణ పట్ల అవగాహన పెరిగింది.









Before


After

2 ZERO HUNGER | 3 GOOD HEALTH AND WELL-BEING | 4 QUALITY EDUCATION

AUROBINDO PHARMA FOUNDATION

# NUTRITION

**Perumallapuram village, Thondangi mandal, Kakinada district**

| PROJECT | IMPACTED | INAUGURATED ON |
|---|---|---|
| **Establishment of centralised kitchen through Hare Krishna Movement Charitable Foundation in Kakinada district** | Around 6,000 students from 42 government schools are benefitting | 15th December 2022 |

Thondangi and U. Kothapalli mandals of Kakinada consist of many rural government schools that have a need to serve nutritious breakfast meals prepared in hygienic conditions, to aid in improving the health status of these children.

Previously, Aurobindo Pharma Foundation has collaborated with Hare Krishna Movement Charitable Foundation (HKMCF) to construct 3 centralised kitchens in Narsingi (in 2016) & Mahabubnagar (in 2022) in Telangana and Srikakulam (in 2019) in Andhra Pradesh which are running successfully with a capacity of 1,00,000 meals per day and have fed around 11 crore meals till date. Similarly, to meet the genuine need to support the nutrition and health of the rural children in 38 villages of U. Kothapalli and Thondangi mandals; APF has established a new centralised kitchen in Perumallapuram village of Kakinada district. The kitchen has a capacity of producing 5,000 breakfast meals per day. The breakfast cooked at this kitchen is transported in insulated stainless-steel vessels and distributed to all 42 government schools within 25-30 km radius. Furthermore, this kitchen is equipped to run solely on solar energy, the first of its kind out of many kitchens previously built by HKMCF in India. This further reflects commitment of Aurobindo Pharma Foundation towards environmental sustainability.














కాకినాడ సమీపంలోని తొండంగి, యు.కొత్తపల్లి మండలాల్లో అనేక గ్రామీణ ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలల పిల్లలకు పరిశుభ్రమైన పరిస్థితులలో తయారుచేసిన పోషకాహార అల్పాహారం అందించాల్సిన అవసరముంది. 2016లో అరబిందో ఫార్మా ఫౌండేషన్, హరే కృష్ణ మూవ్‌మెంట్ ఛారిటబుల్ ఫౌండేషన్‌తో కలిసి తెలంగాణలోని నార్సింగి కేంద్రీకృత వంటశాలలను నిర్మించింది. 2019లో ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళంలో, 2022లో మహబూబ్‌నగర్‌లోనూ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఇలా సమీకృత వంటశాలలను నిర్మించింది. ఈ మూడు వంటశాలల నుండి రోజుకు 85,000 భోజనాల సామర్థ్యంతో ఇప్పటి వరకు సుమారు 9.50 కోట్ల మంది భోజనాన్ని అందించాయి.

అదే తరహాలో యు.కొత్తపల్లి, తొండంగి మండలాల్లోని 36 గ్రామాలలో గ్రామీణ పిల్లలకు ఉచితంగా అల్పాహారం అందించేందుకు కాకినాడ జిల్లా పెరుమాళ్లపురంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ కొత్త కేంద్రీకృత వంటశాలను ఏర్పాటు చేసింది. ఈ వంటశాలకు రోజుకు 5,000 మందికి అల్పాహారం ఉత్పత్తి చేయగల సామర్థ్యం ఉంది. ఇక్కడ వండిన అల్పాహారాన్ని సమీప పాఠశాలలకు ఇన్సులేటెడ్ స్టెయిన్‌లెస్–స్టీల్ పాత్రలలో రవాణా చేస్తారు. 25 నుంచి 30 కి.మీ పరిధిలోని మొత్తం 42 ప్రభుత్వ పాఠశాలల్లోని సుమారు 6 వేల మంది పిల్లలకు ఈ ఆహారాన్ని పంపిణీ చేస్తున్నారు. దేశంలో హరేకృష్ణ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సౌరశక్తితో నడిచే వంటశాలల్లో ఇదే మొదటిది కావడం విశేషం. పర్యావరణ సుస్థిరత పట్ల అరబిందో ఫార్మా ఫౌండేషన్ నిబద్ధతకు ఇది నిదర్శనంగా చెప్పవచ్చు.











3 GOOD HEALTH AND WELL-BEING

6 CLEAN WATER AND SANITATION

AUROBINDO PHARMA FOUNDATION

# SAFE DRINKING WATER

**Mindi village, Gajuwaka mandal, Visakhapatnam district**

| PROJECT | IMPACTED | INAUGURATED ON |
|---|---|---|
| **Installation of 1000 Litre per hour (LPH) RO Water plant and construction of a shed at Mindi village** | 8,000 villagers have benefitted | 27th June 2022 |

Lack of proper drinking water systems in rural areas force many villagers, particularly women and girl children to travel to far-off places to fetch water. This dampens their productivity and also affects the education of the girl children. In order to tackle such issues, Aurobindo Pharma Foundation has installed a 1000 LPH RO Water plant with a shed in the village of Mindi. With the installation of this plant, the villagers are able to access safe drinking water in their village itself, thereby eliminating the drudgery for women and girl children and contributing to their improved productivity.

గ్రామీణ ప్రాంతాల్లో సరైన తాగునీటి వ్యవస్థ లేకపోవడంతో చాలామంది గ్రామస్థులు, ముఖ్యంగా మహిళలు, బాలికలు దూర ప్రాంతాలకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నారు. ఇది ఆడపిల్లల చదువుపై ప్రభావం చూపుతోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి అరబిందో ఫార్మా ఫౌండేషన్ విశాఖపట్నం జిల్లా, గాజువాక మండలం, మింది గ్రామంలో గంటకు 1000 లీటర్ల సామర్థ్యం గల సురక్షిత త్రాగునీరు ప్లాంటు మరియు షెడ్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ ప్లాంటును ఏర్పాటుతో గ్రామస్తులు తమ గ్రామంలోనే సురక్షితమైన మంచినీటిని పొందుతున్నారు. దీనివల్ల 8 వేల మంది గ్రామస్తుల తాగునీటి కష్టాలు తీరాయి. ప్రత్యేకించి మహిళలు, ఆడపిల్లల సమస్యలు తొలగిపోయాయి.





AUROBINDO PHARMA FOUNDATION

3 GOOD HEALTH AND WELL-BEING

6 CLEAN WATER AND SANITATION

# SAFE DRINKING WATER

**Konapapapeta village, U. Kothapalli mandal, Kakinada district**

| PROJECT | IMPACTED | INAUGURATED ON |
|---|---|---|
| **Installation of 4000 Litre per hour (LPH) RO Water plant and construction of shed at Konapapapeta village** | 10,000 villagers and students have benefitting | 20th June 2022 |

Water borne diseases have become commonplace in rural areas owing to a lack of access to safe drinking water. When the village of Konapapapeta was facing the same plight, Aurobindo Pharma Foundation intervened by installing a 4000 LPH RO Water plant with a shed. This RO plant is able to provide fresh, safe drinking water round the clock to the villagers of Konapapapeta as well as nearby villages and government schools, thereby keeping around 10,000 villagers and students healthy and free from water borne diseases.

గ్రామీణ ప్రాంతాల్లో రక్షిత మంచినీరు అందుబాటులో లేకపోవడంతో నీటి ద్వారా వచ్చే వ్యాధులు సర్వసాధారణంగా మారాయి. కాకినాడ జిల్లా యు.కొత్తపల్లి మండలంలోని కొనపాపపేట గ్రామంలోని ఈ దుస్థితి తొలగించేందుకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ చొరవ తీసుకుంది. గ్రామంలో గంటకు 4,000 లీటర్ల సామర్థ్యం గల సురక్షిత త్రాగునీరు ప్లాంటు మరియు షెడ్‌ను కూడా ఏర్పాటు చేసింది. ఈ ప్లాంట్ వల్ల కొనపాపపేట గ్రామస్థులకే కాదు, సమీప గ్రామాలకు, ప్రభుత్వ పాఠశాలలకు స్వచ్ఛమైన, సురక్షితమైన తాగునీరు అందుతోంది. ఈ ప్లాంట్ వల్ల సుమారు 10,000 మంది గ్రామస్తులు, విద్యార్థులను నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నుంచి దూరం చేసింది.







1 NO POVERTY

12 RESPONSIBLE CONSUMPTION AND PRODUCTION

15 LIFE ON LAND

AUROBINDO PHARMA FOUNDATION

# SUSTAINABLE AGRICULTURE

**Pileru mandal, Chittoor district**

| PROJECT | IMPACTED |
|---|---|
| **Comprehensive agricultural development at Pileru mandal through APMAS** | 4,121 small and marginal farmers are benefitting |

The 3-year project, in collaboration with APMAS NGO has been progressing well. This year, the small and marginal farmers of Pileru mandal were provided with training and demo-plot exposure visits. Furthermore, they were also provided various capacity building training, provided veterinary care for their cattle by organising infertility camps, facilitated with fodder development and provided collective marketing training to improve their crop yield and income.

చిత్తూరు జిల్లా, పీలేరు మండలంలో ఏపిమాస్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో రైతుల శిక్షణ ప్రాజెక్టు 3 సంవత్సరాలుగా విజయవంతంగా సాగుతోంది. ఈ ఏడాది పీలేరు మండలానికి చెందిన 682 మంది చిన్న, సన్నకారు రైతులకు శిక్షణతో పాటు డెమో–ప్లాట్, ఎక్స్పోజర్ విజిట్లను అరబిందో ఫార్మా ఫౌండేషన్ సంస్థ అందించింది. అంతేకాకుండా వారి పంట దిగుబడి, ఆదాయాన్ని మెరుగుపరచడానికి వారి సామర్థ్యాలను పెంచుకునేందుకు శిక్షణ తోడ్పడుతోంది. పాడిపశువులకు ఆరోగ్యపరమైనటువంటి శిబిరాలు ఏర్పాటుచేయడం, పశుగ్రాస అభివృద్ధికి తోడ్పడటం జరుగుతుంది మరియు రైతులకు సామూహిక మార్కెటింగ్ శిక్షణ కూడా అందిస్తోంది.








AUROBINDO PHARMA FOUNDATION

3 GOOD HEALTH AND WELL-BEING | 11 SUSTAINABLE CITIES AND COMMUNITIES | 13 CLIMATE ACTION

# ENVIRONMENTAL SUSTAINABILITY

Visakhapatnam

| PROJECT | IMPACTED | INAUGURATED ON |
|---|---|---|
| **Establishment of Plastic Waste Recycling Plant, Visakhapatnam** | 160 households are benefitting | 11th December 2022 |

There is a lot of plastic waste being generated and discarded in public areas around the city of Vizag, besides creating an unclean atmosphere in the city, this plastic waste is also very harmful to the environment and the animal life. As plastic is non-biodegradable, it does not decompose naturally, and pollutes its surroundings overtime. Hence, it is imperative that this waste being generated is processed accordingly to decrease pollution and improve the overall environment in the city.

In this context, Rotary Club Lake District, Moinabad and Indian Youth for Society, Vizag sought APF's support in establishing a plastic waste recycling plant on 2 acres of land allotted by the Greater Vizag Municipal Corporation (GVMC) equipped with all the machinery required for plastic waste recycling. APF under their CSR agenda of environmental sustainability, supported Rotary for the establishment of the plant. This plant will reduce pollution, create a cleaner environment in the city and benefit the inhabitants of Vizag and surrounding areas.

Furthermore, this project was awarded the Grand Prize – Small Projects in the 2023 Excellence in Environmental Engineering and Science to its contributors by the American Academy of Environmental Engineers & Scientists.

విశాఖపట్నం చుట్టుపక్కల ఉన్న బహిరంగ ప్రదేశాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు కుప్పలుగా పేరుకుపోతున్నాయి. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలతో విశాఖలో అపరిశుభ్ర వాతావరణం తాండవిస్తోంది. ఇవి పర్యావరణంతో పాటు అనేక జంతువుల జీవితానికి కూడా చాలా హానికరంగా మారుతున్నాయి. ప్లాస్టిక్ వ్యర్థాలు ఎన్ని ఏళ్లయినా మట్టిలో కలసిపోవు. అందుకే కాలుష్యం తగ్గించాలంటే ఈ ప్లాస్టిక్ వ్యర్థాలను ప్రాసెస్ చేయడం అత్యవసరం.

ఈ నేపథ్యంలో గ్రేటర్ వైజాగ్ మునిసిపల్ కార్పొరేషన్ కేటాయించిన 2 ఎకరాల స్థలంలో ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంట్ ఏర్పాటుకు ఏపీఎఫ్ తన వంతు సాయం అందించింది. మొయినాబాద్‌కు చెందిన రోటరీ క్లబ్ లేక్ డిస్ట్రిక్ట్, వైజాగ్‌కు చెందిన ఇండియన్ యూత్ ఫర్ సొసైటీ ఈ విషయంలో మద్దతు కోరినప్పుడు అరబిందో ఫార్మా ఫౌండేషన్ అదనంగా ఆర్థిక సహాయం అందించుటకు ముందుకు వచ్చింది. ప్లాస్టిక్ వ్యర్థాల రీసైక్లింగ్ ప్లాంట్ ఏర్పాటుకు సహకరించింది. ప్రస్తుతం ఈ ప్లాంట్ ద్వారా ప్లాస్టిక్ వ్యర్థాల కాలుష్యం గణనీయంగా తగ్గింది. అంతే కాదు.. ఈ ప్లాంట్ ద్వారా 160 వరకూ కుటుంబాలు ఉపాధి పొందుతున్నాయి. ఈ ప్లాంట్ విశాఖ నగరంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని సృష్టిస్తోంది.

అలాగే, ఈ ప్రాజెక్ట్ అమెరికన్ అకాడమీ ఆఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీర్స్ & సైంటిస్ట్‌లచే 2023 సంవత్సరానికి గాను, "స్మాల్ ప్రాజెక్ట్ – ఎక్సలెన్స్ ఇన్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ మరియు సైన్స్" లో గ్రాండ్ ప్రైజ్ ని అందుకుంది.









# RURAL DEVELOPMENT

**S. Annavaram village, Tuni mandal, Thondangi village & mandal, Kakinada district**

| PROJECT | IMPACTED |
|---|---|
| **Laying of CC Roads and Drains in the villages of S. Annavaram and Thondangi** | 13,405 villagers are benefitting |

In the villages of S. Annavaram and Thondangi, the roads, infrastructure, and sanitation facilities available for the villagers were in a dilapidated condition and required urgent upgrading. Understanding the severity of the situation, APF has laid CC Roads and constructed drains in these villages to improve the villagers' access to roads, which will make their commutes and travels easier as well as improve the sanitation facilities to help improve the overall environment and the health of the villagers.









AUROBINDO PHARMA FOUNDATION

ఏ ప్రాంతం అభివృద్ధికైనా మౌలిక సదుపాయాలు చాలా ముఖ్యం. ప్రత్యేకించి రహదారులు ప్రగతికి బాటలు వేస్తాయి. కాకినాడ జిల్లా తుని మండలంలోని ఎస్.అన్నవరం, తొండంగి గ్రామాల్లో రహదారులు, పారిశుధ్య సౌకర్యాలు సరిగా లేక స్థానికులు ఇబ్బందిపడుతున్నారు. పరిస్థితి యొక్క తీవ్రతను అర్థం చేసుకున్న అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఈ గ్రామాలలో సీసీ రోడ్లు మరియు మురుగు కాల్వలు వేయించింది. దీనివలన ఆయా గ్రామాల్లో ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడ్డాయి. మురుగు కాల్వల నిర్మాణం ద్వారా పారిశుధ్య పరిస్థితులు కూడా మెరుగయ్యాయి. తద్వారా ఆ గ్రామాల్లో ఆరోగ్యకర వాతావరణం ఏర్పడింది. దోమల సమస్యలు తగ్గాయి. అరబిందో ఫార్మా ఫౌండేషన్ చొరవతో 13,405 మంది గ్రామస్తులు లబ్ధి పొందారు.







7 AFFORDABLE AND CLEAN ENERGY

11 SUSTAINABLE CITIES AND COMMUNITIES

AUROBINDO PHARMA FOUNDATION

# RURAL DEVELOPMENT

NGR Puram, Naruva, Dhonipeta villages, Ranasthalam mandal, Srikakulam district and Chinthapalli village, Pusapatirega mandal, Vizianagaram district

| PROJECT | IMPACTED |
|---|---|
| **Rural electrification through solar power in 40 Sachivalayams of Srikakulam district and installation of 40 solar and 60 LED streetlights in coastal villages of Srikakulam and Vizianagaram districts** | 7,250 villagers have benefitted |

To support the functioning of Grama Sachivalayams (Village Secretariat), APF has installed solar panels and other related infrastructure to provide solar power to these institutions during March 2023. This will help the Sachivalayams function more sustainably.

Further, in order to increase access & connectivity, 60 LED streetlights and 40 solar streetlights were installed in 4 villages of Srikakulam and Vizianagaram districts during March 2023. With the installation of these lights, 7,250 villagers are able to commute safely at nights in their villages. This further reflects Aurobindo Pharma Foundation commitment towards sustainability.

ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ సచివాలయాల పనితీరుకు మద్దతుగా 2023 మార్చిలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ సంస్థ.. 40 గ్రామ సచివాలయాలకు సోలార్ ప్యానెల్లు, ఇతర మౌలిక సదుపాయాలను సమకూర్చింది. శ్రీకాకుళం జిల్లా, రణస్థలం మండలంలోని ఎన్జీఆర్ పురం, నారువ, ధోనిపేట గ్రామాలతో పాటు విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలంలోని చింతపల్లి గ్రామ పంచాయితి సచివాలయాలకు సౌరశక్తిని అందించింది. అంతేకాదు.. రెండు జిల్లాల్లోని ఈ నాలుగు గ్రామాలలో 60 ఎల్ఈడీ వీధిలైట్లు, 40 వరకూ సోలార్ వీధి లైట్లు కూడా ఏర్పాటు చేసింది. ఈ లైట్ల ఏర్పాటుతో 7,250 గ్రామస్థులు తమ గ్రామాల్లో రాత్రిపూట కూడా సురక్షితంగా ప్రయాణించగలుగుతున్నారు.











AUROBINDO PHARMA FOUNDATION

8 DECENT WORK AND ECONOMIC GROWTH

# SKILL DEVELOPMENT

Varisam village, Ranasthalam mandal, Srikakulam district

| PROJECT | IMPACTED |
|---|---|
| **Training pharma and chemistry graduates on high-end skills on Pharmaceutical Quality Control and Quality Assurance at Aurobindo Skill Development Centre** | 212 trainees completed training, 134 have gained employment |

The skill development centre established in Varisam village of Srikakulam district provides high-end skills training in "Pharmaceutical Quality Control and Quality Assurance" for M.Sc. and Pharma graduates from rural areas to improve their skillset. The Centre is equipped with a state-of-the-art laboratory and equipment, which acts as a catalyst in developing high-end skills among the rural youth, suiting the specific requirements of pharma industries. So far, 212 trainees have completed the course and 134 have gained employment.

శ్రీకాకుళం జిల్లా రణస్థలం మండలంలోని వరిసం గ్రామంలో నిరుద్యోగ సైన్స్ పట్టభద్రులకు మరియు యువతకు నైపుణ్యాభివృద్ధికి అరబిందో ఫార్మా ఫౌండేషన్ కృషిచేస్తోంది. వరిసం గ్రామంలో అరబిందో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటు చేసి ఫార్మా, కెమిస్ట్రీ చదివిన గ్రాడ్యుయేట్ యువతకు "ఫార్మాస్యూటికల్ క్వాలిటీ కంట్రోల్ మరియు క్వాలిటీ అష్యూరెన్స్" అంశాల్లో శిక్షణ అందిస్తోంది. ఫార్మా పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా గ్రామీణ యువతలో అత్యాధునిక నైపుణ్యాలను పెంపొందిస్తోంది. ఇక్కడి నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో అత్యాధునిక ప్రయోగశాల ఉంది. ఇక్కడ ఇప్పటి వరకు 212 మంది ట్రైనీలు కోర్సు పూర్తి చేశారు. వారిలో 134 మంది వివిధ పరిశ్రమలలో ఉపాధి పొందారు.












# SKILL DEVELOPMENT

**Mulapeta village, U. Kothapalli mandal, Kakinada district**

| PROJECT | IMPACTED |
|---|---|
| **Training rural unemployed youth and women on various skills to boost their employability** | 216 unemployed rural youth and 151 unemployed rural women have benefitted |

Aurobindo Pharma Foundation has established two Skill Development Centres, i.e., Pratibha Career Counselling Centre and Women's Vocational Training Centre, which are providing training on computer & soft skills and tailoring skills respectively. Through the training provided at these centres, unemployed rural youth and women are able to boost their skillset and employability. So far, through these centres, 216 unemployed youth and 151 unemployed women have successfully completed their training.

కాకినాడ జిల్లా, యు.కొత్తపల్లి మండలం మూలపేట గ్రామంలో అరబిందో ఫార్మా ఫౌండేషన్ రెండు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసింది, వీటిలో ఒకటి నిరుద్యోగ యువతీ యువకులకు కెరీర్ కౌన్సెలింగ్ కేంద్రం కాగా మరొకటి మహిళల వృత్తివిద్యా శిక్షణ కేంద్రం. వీటి ద్వారా అరబిందో ఫార్మా ఫౌండేషన్ గ్రామీణ నిరుద్యోగ యువతకు కంప్యూటర్, సాఫ్ట్ స్కిల్స్, టైలరింగ్ స్కిల్స్ అంశాల్లో శిక్షణ అందిస్తోంది. ఈ కేంద్రాలలో అందించే శిక్షణ ద్వారా గ్రామీణ నిరుద్యోగ యువత, మహిళలు తమ నైపుణ్యాన్ని పెంచుకుంటున్నారు. తద్వారా ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకుంటున్నారు. ఈ రెండు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 216 మంది నిరుద్యోగ యువత, 151 మంది నిరుద్యోగ మహిళలు విజయవంతంగా శిక్షణ పొంది, ఉపాధి పొందుతున్నారు.












AUROBINDO PHARMA FOUNDATION

3 GOOD HEALTH AND WELL-BEING

# SPORTS

**Srikakulam district**

| PROJECT | IMPACTED |
|---|---|
| **Financial support for organising the "66th Inter District School Games Championship - 2023" in Srikakulam district** | 1,400 rural students have benefitted |

Aurobindo Pharma Foundation has provided financial support for organising the "66th Inter District School Games Championship - 2023" in Srikakulam district for 5 days. These games encourage many aspiring rural athletes and provide an avenue to showcase their talent and abilities. Furthermore, it also promotes the overall health of the students, which is essential for a proper education. Around 1,400 rural students have participated in these games.

శ్రీకాకుళం జిల్లాలో “66వ అంతర్ జిల్లా పాఠశాలల ఆటల ఛాంపియన్‌షిప్ – 2023” ని ఐదు రోజుల పాటు నిర్వహించేందుకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఆర్థిక సహాయం అందించింది. ఈ ఆటలు అనేక మంది ఔత్సాహిక గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహిస్తాయి. వారి ప్రతిభ, సామర్థ్యాలను ప్రదర్శించేందుకు అవకాశం కల్పిస్తాయి. ఈ క్రీడాపోటీల ద్వారా విద్యార్థుల ఆరోగ్యం కూడా మెరుగవుతుంది. చక్కటి విద్యకు క్రీడలు కూడా అవసరమే కదా. ఈ క్రీడాపోటీల్లో దాదాపు 1,400 మంది గ్రామీణ విద్యార్థులు పాల్గొన్నారు.








CSR Interventions in

# OTHER STATES



AUROBINDO PHARMA
FOUNDATION




# EDUCATION

Kechla village, Koraput district, Odisha state

Aurobindo Pharma Foundation has continued its support in sequence for second year to Auro Mira Vidya Mandir (A school promoted by Auro Ashram, Delhi) located in Kechla village of Odisha state. This institution provides quality holistic education to tribal students of marginalized communities. The school has a unique curriculum to promote life skills that aids for comprehensive development of the child. This residential school is in border area of Andhra Pradesh and Odisha close to Araku valley and predominantly these villages are of tribal communities and are deprived of basic amenities around health and education. Through this gesture, 66 tribal students are receiving education in the best ambience in a rural location.

ఒడిశా రాష్ట్రంలోని కెచ్లా గ్రామంలో ఉన్న “ఆరో మీరా విద్యా మందిర్” అట్టడుగు వర్గాలకు చెందిన గిరిజన విద్యార్థులకు నాణ్యమైన సంపూర్ణ విద్యను అందిస్తుంది. ఆంధ్రప్రదేశ్, ఒడిశా సరిహద్దు ప్రాంతంలో అరకు లోయకు సమీపంలో ఉన్న ఈ రెసిడెన్షియల్ పాఠశాల, ఈ ప్రాంతంలోని గిరిజన విద్యార్థులకు చక్కటి విద్యను అందిస్తోంది. ఇలాంటి సంస్థకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ వరుసగా రెండో ఏడాది ఆర్థిక సహాయాన్ని కొనసాగించింది. ఈ గురుకుల పాఠశాలలోని 66 మంది విద్యార్థులకు అరబిందో ఫార్మా ఫౌండేషన్ విద్య, వసతి మరియు పోషకాహారాన్ని అందించుటకు ఆర్థిక సహాయం అందించింది. దీని ద్వారా 66 మంది గిరిజన విద్యార్థులు గ్రామీణ ప్రాంతంలో అత్యుత్తమ వాతావరణంలో నాణ్యమైన విద్యను అందుకుంటున్నారు.

## Project:

**Financial support for 66 tribal students of Auro Mira Vidya Mandir in Kechla village, Odisha state**

## Impacted:

66 tribal students





Hyderabad, Telangana State

# AWARDS & RECOGNITION

As part of the Telangana Formation Decennial Celebrations, the Telangana State Government has awarded **Aurobindo Pharma Foundation** for its major CSR contribution in the state of Telangana in 2022-23. This award is particularly commemorating the establishment of **Aurobindo Oncology Block** at MNJ Institute of Oncology and State Cancer Institute, Hyderabad, which was inaugurated earlier this year in April 2023, and is estimated to benefit around 1.5 lakh patients every year from Telangana, Andhra Pradesh, and neighbouring areas.

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2022-23లో తెలంగాణలో **అరబిందో ఫార్మా ఫౌండేషన్** అందించిన అత్యుత్తమ సిఎస్ఆర్ సేవలకు గాను ఈ ప్రతిష్టాత్మక అవార్డు ప్రదానం చేసింది. ఈ అవార్డు ముఖ్యంగా హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆంకాలజీ మరియు స్టేట్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్‌లో **అరబిందో ఆంకాలజీ బ్లాక్‌**ను ఏర్పాటు చేసినందుకు ఇచ్చారు. ఈ అసుపత్రిని ఏప్రిల్ 2023లో ప్రారంభించారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మరియు ఇతర రాష్ట్రాల నుండి ప్రతి సంవత్సరం 1.5 లక్షల మంది రోగులకు సకాలంలో చికిత్స అందించడానికి అందుబాటులోకి రానున్నది.

## Award:

**Award in recognition of major CSR contribution in the state of Telangana in 2022-23**

## Awarded on:

6th June 2023



"TELANGANA RASHTRA AVATARANA DASHABDI UTSAVALU"
(2nd June, 2023 -22nd June, 2023)
"TELANGANA PARISHRAMIKA PRAGATHI UTSAVAM"
on Tuesday, 6th June, 2023

Certificate of Appreciation

This is to place on record the appreciation by Government of Telangana to **M/s. Aurobindo Pharma (CSR Activities)** towards contribution to the growth of **IT Sector** in the State of Telangana.

Hyderabad
06.06.2023

JAYESH RANJAN, IAS
PRINCIPAL SECRETARY TO GOVERNMENT
INDUSTRIES & COMMERCE, IT, E&C DEPARTMENT
GOVERNMENT OF TELANGANA

# Corporate Social Responsibility














**AUROBINDO PHARMA**
**FOUNDATION**

Galaxy, Floors: 22-24, Plot No. 1, Survey No. 83/1,
Hyderabad Knowledge City, Raidurg Panmaktha, Ranga Reddy District,
Hyderabad - 500032. Telangana, India.
www.aurobindo.com